డీజీపీ ఆఫీస్ ముట్టడి భగ్నం

● తాడేపల్లిలో సోము వీర్రాజు... గుంటూరులో కన్నా లక్ష్మీనారాయణ గృహనిర్బంధం ● డీజీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ మాధవ్ అరెస్టు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో ఆలయాలు, విగ్రహాల ధ్వంసంపై రగడ సాగుతూనే ఉంది. వచ్చే నెలలో కపిలతీర్థం నుంచి రామతీర్థం వరకు రథయాత్రకు సిద్ధమవుతున్న బీజేపీ.. పోలీసుల వైఖరిపై మండిపడుతోంది. ఆలయాల ధ్వంసం కేసుల్లో తమ కార్యకర్తల ప్రమేయంపై డీజీపీ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ గురువారం బీజేపీ చేపట్టిన డీజీపీ కార్యాలయం ముట్టడిని పోలీసులు భగ్నం చేశారు. కీలక నేతలను గృహ నిర్బంధం చేసిన పోలీసులు..ఆయా నేతల నివాసాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని నివాసంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, గుంటూరులో మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ, రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి, కార్యదర్శి పాతూరి నాగభూషణం తదితరులను పోలీసులు ఇంటి నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. పోలీసుల కళ్లుగప్పి కార్యకర్తలతో కలిసి డీజీపీ కార్యాలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌ను కొద్ది దూరంలోనే అడ్డుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. గుంటూరు నుంచి ఎంపీ సీఎం రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, పాతూరి నాగభూషణం పోలీసుల వలయాన్ని ఛేదించుకొని తాడేపల్లిలోని వీర్రాజు నివాసానికి చేరుకున్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో బీజేపీ నేతలను బయటకు రాకుండా అడ్డుకోవడంపై ఆ పార్టీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలను అడ్డుకోవడం అంటే హిందూత్వంపై దాడిగానే పరిగణిస్తామంటూ ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

అరెస్టులు..

పోలీసులను తప్పించుకొని డీజీపీ కార్యాలయం వద్దకు వెళ్లిన ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, గుంటూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ, నర్సరావుపేట జిల్లా అధ్యక్షులు కే.సైతా రావు, కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పలువురు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి తాడేపల్లి, మంగళగిరి, గుంటూరు రూరల్, తుళ్లూరు పోలీసు స్టేషన్లకు తరలించారు.

నియంతృత్వ పాలన..ఎంపీ రమేష్

రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతోందని రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ ఆరోపించారు. ప్రతిపక్ష నేతలను అడ్డు కునే హక్కు ఎవరిచ్చారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముఖ్యనేతల సమావేశానికి వచ్చిన తనను విమానాశ్రయం లో పోలీసు లు అడ్డుకోవడం సరికాదన్నారు. ఆలయాల ధ్వం సం లో బీజేపీ కార్యకర్తల ప్రమేయం ఉంటే నిరూ పించాలని డిమాండ్ చేశారు. పరస్పర విరుద్ధ ప్రక టనలు చేసిన డీజీపీ గౌతమ్ సవాంగ్ సమాధానం చెప్పాల్సిందేనని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

నేనేమన్నా దొంగనా..

పోలీసులు అర్ధరాత్రి వచ్చి తలుపు కొట్టడానికి నేనేమైనా దొంగనా అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మండిపడ్డారు. గురువారం మధ్యా హ్నం అపార్టుమెంటు బయటకు వీర్రాజు రాగానే పెద్ద సంఖ్యలో పోలీసులు వచ్చి అడ్డుకు న్నారు. దీంతో పోలీసుల చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అద్దె ఇంట్లో ఉంటున్నానని, పోలీ సు లను చూసి ఇరుగు పొరుగు ఏమ నుకుం టారని ఆయన నిలదీ శారు. అపార్టుమెంటు గేటుకు అడ్డం గా పోలీసు వాహనాలను నిలపడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రం లో అప్రకటిత ఎమర్జెన్సీ నడు స్తోందని వీర్రాజు ఆరోపిం చారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ ఆల యా ల ధ్వంసంపై డీజీపీ పూటకో మాట మారు స్తున్నట్లు విమర్శిం చారు.

నేతలకు పరామర్శ

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు గుంటూరు జిల్లా మంగళగిరి పోలీసు స్టేషన్‌కు గురువారం రాత్రి వెళ్లి బీజేపీ నేతలను పరా మర్శించారు. డీజీపీ కార్యాలయం ముట్టడించేందుకు వెళ్లిన ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, రాష్ట్రప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనా రాయణ రాజు, బిట్ర శివన్నారాయణ, అడ్డూరి శ్రీరామ్, కారి నాగలక్ష్మి తదితరులను అరెస్టు చేసి మంగళగిరి రూరల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. రాత్రి వరకు వారిని విడిచిపెట్టక పోవడంతో సోము వీర్రాజు అక్కడికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ప్రజాస్వామ్యంలో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ప్రతి పౌరునికీ ఉందని చెపుతూ ఉదయం అరెస్టు చేసిన వారిని రాత్రి వరకు ఎందుకు విడిచిపెట్టలేదంటూ పోలీసు అధికారులను ప్రశ్నించారు. ఆయనతో పాటు రాష్ట్ర కార్యదర్శి పాతూరి నాగభూషణం తదితరులు ఉన్నారు. అనంతరం రాత్రి అరెస్టు చేసిన నేతలను పోలీసులు వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు తెలిసింది.

ధర్మ పరిరక్షణ యాత్రకు బ్రేక్

● టీడీపీ ఆందోళనకు అడ్డంకులు... పలువురిపై లాఠీచార్జ్ ● పరుగులు తీసిన భక్తులు, కార్యకర్తలు... అరెస్టు, విడుదల ● అచ్చెన్న గృహనిర్బంధం

తిరుపతి, ప్రభన్యూస్ బ్యూరో: తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో టీడీపీ చేపట్టిన ధర్మపరిరక్షణ యాత్ర ప్రారంభంలోనే పోలీసులు అడ్డుకున్నారు. గురువారం యాత్ర అలిపిరి శ్రీవారి పాదాల వద్దనుండి ప్రారంభం కావాల్సి వుంది. అంతకుమునుపు టౌన్‌క్లబ్ సర్కిల్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి అక్కడినుంచి పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలతో బైక్ ర్యాలీగా అలిపిరి శ్రీవారి పాదాలవద్దకు చేరుకునేలా ముందస్తుగా నిర్ణయించుకున్నారు. ధర్మపరిరక్షణ యాత్ర ప్రారంభోత్సవానికి టీడీపీ రాష్ట్రఅధ్యక్షులు అచ్చెన్నాయుడు, రాష్ట్రనేతలు, జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు పలువురు తిరుపతికి చేరుకున్నారు.

పోలీసుల అభ్యంతరం.. వాగ్వాదం

ధర్మపరిరక్షణ యాత్రకు బుధవారం రాత్రి 7 గంటలకు పోలీసులు అనుమతిచ్చారు. అనుమతించాక తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు యాత్రను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈలోపు పార్టీ నాయకులు, ఎమ్మెల్సీలు గౌనివారి శ్రీనివాసులు, దొరబాబు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీమంత్రి పరసారత్నం, పార్టీ రాష్ట్ర నేతలు కిషోర్‌కుమార్‌రెడ్డి, జెడి రాజశేఖర్, ఆర్సి మునికృష్ణ బిఎల్ సంజయ్, రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, స్త్రీ శిశుసంక్షేమ శాఖ రాయలసీమ కన్వీనర్ వి పుష్పావతి, బ్యాంకు శాంతమ్మ, టిఎన్ఎస్ఎఫ్ నేతలు రవినాయుడు, ఆనంద్‌గౌడ్, రుద్రకోటి సదాశివం, ఊట్ల సురేంద్రనాయుడు, శ్రీనివాసులు పెద్ద సంఖ్యలో గరుడ సర్కిల్ వద్దకు చేరుకున్నారు. అప్పటికే పెద్ద సంఖ్యలో ఏఎస్పీ మునిరామయ్య నేతృత్వంలో పోలీసు బలగాలు మోహరించాయి. వెంటనే అక్కడినుంచి లేచి వెళ్లిపోవాలని పోలీసులు హుకుం జారీ చేశారు. తాము ధర్మపరిరక్షణ యాత్ర చేసి తీరుతామన్న పార్టీ నేతలు ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలన కొనసాగుతోందంటూ పార్టీనేతలు నినాదాలు చేశారు. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గుమికూడుతుండటంతో వెంటనే వారిని అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. కొంతమంది విద్యార్థి సంఘ నేతలు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పోలీసులు వారిపైన, భక్తులపై లాఠీచార్జ్ చేశారు. దీంతో అక్కడ భయాందోళన వాతావరణం నెలకొన్నది. వెంటనే అక్కడున్న వారందరినీ అరెస్టు చేసి చంద్రగిరి పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. ధర్మపరిరక్షణ యాత్రకు బైక్ ర్యాలీలో వెళ్లేందుకు టౌన్‌క్లబ్ సర్కిల్ వద్దకు చేరుకున్న తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు నర్సింహయాదవ్, టిడి పి నగర అధ్యక్షులు దంపూరి భాస్కర్‌యాదవ్, బుల్లెట్ రమణ, వట్టికుంట శంకర్ నారా యణ, పార్టీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. వారందరినీ ముత్యా లరెడ్డి పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అచ్చెన్నాయుడును హౌస్ అరెస్టు చేశారనే విషయం తెలుసుకున్న రామానాయుడు, అనగాలి సత్యప్రసాద్, ఎమ్మెల్సి బుడ్డా వెంకన్న, దొరబాబు, మాజీమంత్రులు అమరనాథ్‌రెడ్డి, ఆనంద్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు రామకృష్ణ సుగుణమ్మ, శంకర్‌యాదవ్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిలు బొజ్జల సుధీర్‌రెడ్డి, గాలి భాను, పులివర్తి నానిలతో పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్‌రెడ్డి, రాయలసీమ మహిళా శిశు సంక్షేమ శాఖ మాజీ కన్వీనర్ వి పుష్పావతిలు ఉన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడిన అచ్చెన్నాయుడు, ధర్మాన్ని, పరిరక్షణ యూత్రను ఆపడం ఎవ రి తరమూ కాదని అన్నారు. రాష్ట్రంలో దేవాలాయా లపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ధర్మ పరిరక్షణ కోసం శ్రీవ ారి పాదాల చెంతనుంచి యాత్ర ప్రారంభించాలని భావించామని, ప్రజలను జాగృతం చేయడం కోసం తెలుగుదేశం పార్టీ ఈ యాత్ర చేపట్టిందని స్పష్టం చేశారు. తమ యాత్రకు మొదట అనుమతి ఇచ్చిన పోలీసులు, ఆ వెంటనే రద్దు చేశారని, ఇది అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల, ప్రభుత్వ వైఖరికి నిరసనగా తిరుపతి పార్ల మెంట్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ శుక్రవారం నుంచి వెళ్లి వివరిస్తామని తెలిపారు.

అచ్చెన్న హౌస్ అరెస్ట్

ధర్మపరిరక్షణ యాత్రను ప్రారంభించేందుకు బుధవారం ఉదయమే తిరుపతికి చేరుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు తిరుచానూరు రోడ్డులోని గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో రాత్రి బసచేశారు. గురువారం ఉదయం ధర్మపరిరక్షణ యాత్రకు బయలుదేరుతుండగా తిరుచానూరు సీఐ సుధాకర్‌రెడ్డి, పలువురు పోలీసు అధికారులు, స్పెషల్ పార్టీ పోలీసులు హోట ల్‌వద్దకు చేరుకున్నారు. కొంతమంది పోలీసులు ఉదయం 7 గంటలకే హోటల్ వద్ద కు చేరుకున్నారు. దీంతో అచ్చెన్నాయుడును బయటకు వెళ్లనీకుండా హోటల్ గదికే పరిమితం చేసి హౌస్ అరెస్ట్ చేశారు. గది ముందు సుమారు 10 మంది పోలీసులు బయటకు వెళ్లనీకుండా కాపలా కాశారు. విషయం తెలుసుకున్న జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గ్రాండ్ రిడ్జ్ హోటల్‌వద్దకు చేరుకున్నారు. కొద్దిసేపు పోలీసులకు, కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

అణచివేత తగదు

యాత్ర చేయడం మా హక్కు... కళా తప్పేంటి?:తెదేపా అధినేత చంద్రబాబు



అమరావతి, ఆంధ్రప్రభ: పోలీసు వ్యవస్థ ఉన్నది ప్రతిపక్షాలను అణచివేయ డానికి కాదని, శాంతిభద్రతలను కాపాడటానికేనని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ధర్మ పరిరక్షణ యాత్ర చేసే హక్కు తమకు లేదా అని ప్రశ్నించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాల యంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. పాస్టర్ ప్రవీణ్ చక్రవర్తికి రాయల్ ట్రీట్‌మెంట్ ఎందుకని, అతడు డీజీపీ ఇంట్లో ఉన్నాడా లేక సీఎం జగన్ ఇంట్లో ఉన్నాడా అనేది చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసీపీ అరాచకాలపై తెలుగుదేశం పార్టీ తీవ్ర నిరసన తెలియజేస్తోందన్నారు. తిరుపతిలో ధర్మపరిరక్షణ యాత్రకు పర్మిషన్ ఇచ్చి క్యాన్సిల్ చేయడమేమిటని, యాత్ర చేసే హక్కు తమకు లేదా అని నిలదీశారు.వివాదరహితుడైన కళా వెంకట్రావును రాత్రి 9.35కు అరెస్ట్ చేస్తారా అని, కనీసం బీపీ మందులకూ పర్మిషన్ ఇవ్వరా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కళా వెంకట్రావు, దేవినేని ఉమా, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, జేసీ ప్రభాకర రెడ్డిలపై పోలీసులు దౌర్జ న్యం చేసిన వీడియోలు ప్రదర్శించి హెచ్చరించారు. డీజీపీ గౌతమ్ సవాంగ్ గతం లో మంచివారేనని, ఇప్పుడు పదవి కోసం సరెండర్ అయ్యారని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

కళా అరెస్టుపై రాష్ట్రవ్యాప్త నిరసన

తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు కళా వెంకట్రావుపై తప్పుడు కేసులు పెట్టి నిర్బంధానికి నిరసనగా పార్టీ అధినేత చంద్ర బాబు పిలుపు మేరకు గురు వారం రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణు లు నిరసన ప్రదర్శనలు నిర్వ హించా యి.టీడీపీ నాయకులు, కార్య కర్తలు పెద్దఎత్తున రోడ్డెక్కి ఆందోళనలు జరపడంతోపాటు గాంధీ, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాల వద్ద ధర్నాలు చేశారు. విగ్రహాలకు పాలాభిషేకాలు చేసి, వినతి పత్రాలు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాస రావు, మచిలీపట్నం బస్టాండ్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మైలవరం గాంధీ విగ్రహం వద్ద మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, శ్రీకాకుళంలో గుండా లక్ష్మీదేవి, రాజమండ్రిలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి అప్పారావు, గన్ని కృష్ణ తదితరులు, ఒంగోలు బాపూజి కాంప్లెక్స్ వద్ద దామచర్ల జనార్దన్, గిద్దలూరులో పూలె విగ్రహం వద్ద అశోక్ రెడ్డి, గోపాలపురంలో మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు, గోపాలపురంలో మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు తదితరుల ఆధ్వర్యంలో నిరసనలు నిర్వహించారు.

తగ్గించిన ఫీజులే వసూలు చేయాలి

● ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం ● ఫీ'జులుం'పై ఇంటర్ బోర్డు కన్నెర్ర

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని ఇంటర్మీడియట్ విద్యామండలి మరోసారి స్పష్టం చేసింది. పలు ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులపై ఒత్తిడి తెచ్చి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై గురువారం ఇంటర్ బోర్డు కార్యదర్శి వి. రామకృష్ణ ఉత్తర్వులు విడుదల చేశారు. కోవిడ్ కారణంగా విద్యా సంవత్సరాన్ని కుదించిన, విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో గతేడాది వసూలు చేసిన ఫీజుల్లో 30 శాతం తగ్గించి మాత్రమే తీసుకోవాలని ప్రభుత్వం గతంలోనే జీవో నం. 57 విడుదల చేసిందని పేర్కొన్నారు. అయితే ఈ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ పలు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కనుక ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ అందరూ తమ కళాశాలల్లో వసూలు చేసే ఫీజుల వివరాలను కేటగిరిల వారీగా నోటీస్ బోర్డులో ప్రదర్శనలో ఉంచాలని స్పష్టం చేశారు.

ఆరో రోజు భారీగా వ్యాక్సినేషన్

616 కేంద్రాల్లో 23,338 మందికి టీకా

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో కరోనా వ్యాక్సినేషన్‌కు తొలి నాళ్లలో కొంత సానుకూలత లేనప్పటికీ గడిచిన మూడు రోజులుగా లబ్ధిదారులు అనూహ్యంగా టీకా వేయించుకోవడానికి ముందుకు వస్తున్నారు. గురువారం ఆరో రోజు రాష్ట్ర వ్యాప్తంగా 616 కేంద్రాల్లో 23,338 మంది టీకా వేయించుకున్నారు. కరోనా వ్యాక్సిన్ పై అపోహలను తొలగించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతమవు తున్నాయి. ఐదో రోజు కన్నా ఆరో రోజు కేంద్రాల సంఖ్యను వైద్య ఆరోగ్య శాఖ పెంచింది. టీకా వేయించుకున్న వారికి సైడ్ ఎఫెక్ట్స్ లేకపోవడం శోచనీయం.అనంతపురం జిల్లాలో 45 కేంద్రాల్లో 1366, చిత్తూరులో 57 కేంద్రాల్లో 1507, తూర్పు గోదావరిలో 46 కేంద్రాల్లో 2330, గుంటూరులో 31 కేంద్రాల్లో 928, కృష్ణాలో 82 కేంద్రాల్లో 3880, కర్నూలులో 54 కేంద్రాల్లో 1064, ప్రకాశంలో 51 కేంద్రాల్లో 1821, నెల్లూరులో 56 కేంద్రాల్లో 3072, శ్రీకాకుళంలో 33 కేంద్రాల్లో 1921, విశాఖపట్నంలో 43 కేంద్రాల్లో 2061, విజయనగరంలో 21 కేంద్రాల్లో 906, పశ్చిమ గోదావరిలో 39 కేంద్రాల్లో 1110, కడపలో 58 కేంద్రాల్లో 1372 టీకాలు వేయించుకున్నారు. అత్యధికంగా కృష్ణా జిల్లాలో, అత్యల్పంగా విజయనగరం జిల్లాలో వ్యాక్సినేషన్ నమోదైంది

రాష్ట్రంలో స్వల్పంగా కోవిడ్ కేసులు

24 గంటల్లో 139 పాజిటివ్ కేసులు

అమరావతి, ఆంధ్రప్రభః రాష్ట్రంలో కరోనా విజృంభణ చాలా వరకు తగ్గింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కరోనా పరీక్షలు భారీగా జరుగుతున్నా.. కేసులు మాత్రం స్వల్పంగా నమోదవడం ఊరటనిచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. గురువారం వైద్య ఆరోగ్య శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 139 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 49,483 నమూనాలను వైద్య ఆరోగ్య శాఖ సేకరించి పరీక్షించింది. వీటిలో 139 కేసులు మాత్రమే వెలుగుచూశాయి. తాజాగా నమోదైన ఈ కేసులతో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా కోవిడ్ బారిన పడిన వారి సంఖ్య 8,86,557 కు చేరింది. అయితే వీరిలో 8,77,893 మంది కరోనా నుంచి పూర్తిగా కోలుకున్నారు.

కన్నా గృహనిర్బంధం

అమరావతి, ఆంధ్రప్రభ: దేవాలయాలపై దాడులకు సంబం ధించి బీజేపీ ప్రమేయం కూడా ఉందని డీజీపీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆయన కార్యాలయా న్ని ముట్టడిస్తారన్న సమాచా రంతో ఆ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణను గురువారం గుంటూరులోని ఆయన నివాసంలోపోలీసులు నిర్బం ధించారు. శాంతిభద్రతల పరిరక్షణ రీత్యా ఇంటి నుంచి బయటకు వెళ్లటానికి వీల్లేదంటూ ఆయనకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కన్నా ఇంటి ముందు పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కన్నా మీడియాతో మాట్లాడుతూ తన 40 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఈ స్థాయి నియంతపోకడలను చూడలేదని వ్యాఖ్యానించారు.ప్రభుత్వానికి నిజంగా సమర్ధత ఉంటే ఆలయాలపై దాడులకు సంబంధించి అసలు దోషులను పట్టుకోవాలని కన్నా డిమాండ్ చేశారు.

డీజీపీపై బాబు వ్యాఖ్యలు సరికాదు

● ఆయన తీరు దబాయింపు ధోరణిలో ఉంది ● ప్రభుత్వ సలహాదారు సజ్జల

అమరావతి ఆంధ్రప్రభ : డీజీపీపై ప్రతిపక్ష నేత చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు సరికాదని ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆయన గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సంతబొమ్మాళిలో నంది విగ్రహం తొలగించింది టీడీపీ నేతలేనని మండిపడ్డారు. చంద్రబాబు తీరు దబాయింపు ధోరణిలో ఉందని.. ఆయన మానసిక స్థితిపై ఏమనుకోవాలో అర్థం కావట్లేదన్నారు. చంద్రబాబు శాడిజం ఏంటో అర్థం కావటం లేదని, 41 సీఆర్పీసీ నోటీసు గురించి ఆయనకు అవగాహన లేదా? అని ప్రశ్నించారు. విగ్రహాలను ఎవరైనా రాజకీయ నాయకులు తీసుకెళ్తారా? అంటు చంద్రబాబుకు ఎందుకు ఇంత ఆవేశం, ఫ్రస్ట్రేషన్?. అన్నారు. చిన్నపిల్లల మాటల కంటే అధ్వానంగా చంద్రబాబు మాటలున్నాయని, సీఎం జగన్‌ను టార్గెట్ చేయడమే చంద్రబాబు లక్ష్యం అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు. నిన్న జరిగింది కళా వెంకట్రావు అరెస్ట్ కాదని, కేవలం పోలీసులు నోటీసులు మాత్రమే ఇచ్చారన్నారు. చంద్రబాబు అత్యంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని, కళా వెంకట్రావు అరెస్ట్ జరగకపోయినా జరిగినట్లు ఎలా మాట్లాడతారన్నారు. చంద్రబాబు రాజకీయంగా పతనం అయ్యారని, కరోనాకు భయపడి చంద్రబాబు హైదరాబాద్ నుంచి జూమ్ మీటింగ్లు పెడతారన్నారు. స్థానిక ఎన్నికలు జరిపి ప్రజలను, ఉద్యోగులను బలి పశువులను చేయాలంటారని, హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్తామని సజ్జల అన్నారు. ఎస్ఈసీ రాసిన లేఖలో ఎన్నికలకు సంబంధం లేని అంశాలు ఉన్నాయని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. దేవుడు విగ్రహం అనకుండా రాముడి తల నరకటం అనేమాట ఎలా ఉంటుందని వినటానికి కూడా కంపరం వేస్తుందని సజ్జల అన్నారు. అలాంటి మాటలు మీడియా సమావేశంలో ఎలా మాట్లాడతారని బాబుని సజ్జల ప్రశ్నించారు. చంద్రబాబు శాడిజం ఏమిటో కూడా అర్థం కావటం లేదన్నారు.

చేనేత సొసైటీలపై విజిలెన్స్ దాడులు ఆపాలి

● మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డికి నారా లోకేష్ లేఖ

అమరావతి, ఆంధ్రప్రభ: రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మంగళగిరిలో చేనేత సొసైటీలపై విజిలెన్స్ దాడులు జరుగుతున్నాయని, వెంటనే దాడులు ఆపాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. గురువారం ఈ మేరకు చేనేత, జౌళి శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డికి ఒక లేఖ రాశారు. మంగళగిరి చేనేతకి దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, ఎన్నో ఏళ్లుగా చేనేత కళని కాపాడటమే కాకుండా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించి పేరుగాంచిన సొసైటీలపై వరుస విజిలెన్స్ దాడులు బాధాకరమని పేర్కొన్నారు. తక్షణమే చేనేత సొసైటీలపై విజిలెన్స్ దాడులు ఆపకపోతే రాష్ట్రవ్యాప ఉద్యమం చేపడతామని హెచ్చరిం చారు. చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, కరోనా దెబ్బకి చేనేతను నమ్ము కున్న వారి పరిస్థితి మరింత దుర్భరంగా మారిందన్నారు. చేనేత కళాకారులు ఉపాధి లేక పస్తులుంటున్న సమయంలో రాజకీయ కక్షతో సొసైటీలపై దాడులు చేయ డం దారుణమన్నారు. ఆగష్టు 2019 నుంచి ఆప్కో కొనుగోళ్లు ఆపేసిందని, ఉన్న సబ్సిడీలను ఎత్తేశారని గుర్తు చేశారు. చేనేత రంగానికి సహకారం అందిం చాల్సింది పోయి కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం మంచిది కాదన్నారు.

దంపతుల ఆత్మహత్య

అనాథలైన ఇద్దరు చిన్నారులు

శ్రీకాళహస్తి, ప్రభ న్యూస్ : భార్యపై పెంచుకున్న అనుమానపు పొరలు చివరకు ఆ కుటుంబంలో విషాదాన్ని నింపాయి. క్షణికావేశంతో జరిగిన ఆత్మహత్యలు ఇద్దరు చిన్నారులను అనాథలుగా మార్చాయి. సంఘటన చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రాజెక్టు వీధిలో శ్రీనివాసులు (32) భార్య, మంజుల (26) అనే దంపతులు కాపురం ఉంటున్నారు. వారికి ఇందు (8) కావ్య (6) అనే ఇద్దరు పిల్లలు. ఇద్దరిదీ అనోన్యమైన దాంపత్యం. ఎటువంటి చెడు అలవాట్లు కూడా లేవు. కరోనా రాకమునుపు శ్రీనివాసులు పట్టణంలోని జయరామారావు వీధిలోని ఓ ప్రైవేట్ హోట ల్లో క్యాటరింగ్ మాస్టర్‌గా విధులు నిర్వహించే వారు. గత తొమ్మిది నెలలుగా హోటల్ మూసివే యడంతో ఖాళీగా ఉం టూ బయట ప్రాంతాలకు క్యాటరింగ్ వెళ్లేవారు. ఎలాంటి చెడు అలవాట్లులేవు. శ్రీనివాసులు, తల్లి, భార్య,కుమార్తెలు జీవనం సాగించే వారు.శ్రీనివాసులు భార్య గత సంవత్స రంగా శ్రీ సిటీ మొబైల్ కంపెనీలో ఉద్యోగం చెస్తోంది. బుధ వారం రాత్రి డ్యూటీ ముగించుకొని ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో ఇంటికి రావడం జరిగింది. మధ్యాహ్నం తల్లి సరోజమ్మకు ఇద్దరు చిన్నారులను అప్పజెప్పి బయ టకు వెళ్ళ మని శ్రీనివాసులు చెప్పారు. అనంతరం ఏమి జరి గిందో తెలియదు కానీ ఇద్దరు విగత జీవులుగా మా రారు. ఈ సందర్భంగా ప ట్టణ ఇ